విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15, జూన్ 2025

పుస్తకాల పేరిట లక్షల వ్యాపారం చేస్తున్న భాష్యం విద్యా సంస్థలు..

- కన్నెత్తి చూడని జిల్లా విద్యాశాఖ అధికారులు
- వైయస్ ఆర్‌యుఎస్, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో భాష్యం పాఠశాల వద్ద ధర్నా

విశాలాంధ్ర-గుంతకల్లు : గుంతకల్ పట్టణంలో ఉన్న భాష్యం విద్యాసంస్థల ఎదుట వైయస్ ఆర్‌యుఎస్, ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యుఐ, ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకట్ నాయక్, వైఎస్ ఆర్‌యు ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ, అధ్యక్షులు అక్షయ్‌లు మాట్లాడుతూ భాష్యం విద్యా సంస్థలు చేస్తున్న విద్యా దోపిడీ విద్యా మాఫియాపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతూ వేల రూపాయలు వ్యాపారం చేస్తున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పట్టణంలో వివిధ కోర్సులు అనుమతి లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారునీ అన్నారు. ఈ ఫీజుల దోపిడి మీద జిల్లా డీఈవో ఇంతవరకు ఏం మాత్రం స్పందించలేదని మండిపడ్డారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు రూ. 15వేల నుంచి రూ. 22వేల వరకు పుస్తకాలు అమ్ముతున్నారని మండిపడ్డారు. జిల్లాలో రాష్ట్రంలో వచ్చే ర్యాంకులను జిల్లాలో వచ్చినట్టు తప్పుడు ప్రచార ఫ్లెక్సీలు వేసుకొని విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణంలో విద్యాసంస్థలకు క్రీడా మైదానం లేకపోయినప్పటికీ, విద్యార్థులను క్రీడల వైపు వెళ్లకుండా యంత్రాల్లాగా తయారు చేస్తున్నారని మండిపడ్డారు,, జిల్లా విద్యాశాఖ మంత్రి గుంతకల్ పట్టణం భాష్యం విద్యా సంస్థలోస్తున్న విద్యా దోపిడీ విద్య మాఫియాపై స్పందించాలని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులు కలిసి జిల్లా విద్యాశాఖ అధికారులపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైయస్ ఆర్ఎస్‌యు నాయకులు వాల్మీకి సాయి, మణికంత, పవన్ ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు శ్యాంసుందర్, లోకేష్, అబ్దుల్, ఎన్ఎస్‌యుఐ నాయకులు స్రవంత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేత బంగి ప్రతాప్ సేవలు మరువలేనివి

వర్ధంతి సభలో నాయకుల కితాబు

విశాలాంధ్ర, కళ్యాణదుర్గం : సిపిఐ సీనియర్ నాయకులు దివంగత నేత బంగి ప్రతాప్ వర్ధంతి వేడుకలు కళ్యాణదుర్గంలో శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. స్థానిక సి అండ్ ఐజిఎం చర్చి ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, వినియోగదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు చల్లా రాజశేఖర్ చౌదరి, ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్, భంగి ప్రతాప్ కుటుంబ సభ్యులు, సిపిఐ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బంగి ప్రతాప్ చేసిన ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు. పేదల పట్ల ఆయనకున్న అభిమానాన్ని చాటి చెప్పారు. పేదలకు శివాయ జమ భూములు పంచిన ఘనత ప్రతాప్ కుటుంబానికి దక్కిందని కొనియాడారు. కార్యక్రమంలో పాస్టర్ ఐసయ్య, గోల్డెన్ బెల్స్ డేవిడ్, లాయర్ పరి పూర్ణ, బంగి వినయ్, వాణిశ్రీ, బాబు, రవి, సు నీల్, జోసఫ్ కిషోర్ పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

ఏపీ మహిళా సమాఖ్య

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాట్లు అమలుపరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతి ప్రసాద్ పద్మావతి ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతీ ప్రసాద్ పద్మావతి లు మాట్లాడుతూ దాదాపు కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటిపోయి నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు పరచడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకి ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం హామీని నెరవేర్చాలని అనంతపురంఆర్టీసీ బస్టాండ్ లో నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. లోకేష్ బాబు ఆగస్టులో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని చెప్పారని, ఇచ్చిన హామీ ఇప్పటికే కూటమి ప్రభుత్వం అమలుపరచకపోవడం దురదృష్టకరమన్నారు. ఆగస్టులో అమలుపరుస్తారని మహిళా సమాజానికి నమ్మకాలు లేవని, నమ్మకాన్ని వమ్ము చేసుకోకుండా కనీసం ఆగస్టులోనైనా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని ఆగస్టులోగా అమలుచేయకపోతే అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు యశోదమ్మ, జానకి, నాగమ్మ,అరుణ, ఓబులమ్మ, లక్ష్మీదేవి, లలిత, ఖదీజా, వెంకటలక్ష్మి, లీలావతి, శ్యామల, లలిత పాల్గొన్నారు.

దేశంలో తొలిసారిగా మహిళా సంఘాల సభ్యులకు ఈ బైక్‌లు

మహిళలకు ఇది ఒక మంచి అవకాశం
కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళలు స్వయం ఉపాధి సాధించే విధంగా ప్రభుత్వం ర్యాపిడో ఈ-బైక్‌లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. మహిళా సంఘాల సభ్యులకు మెప్మా ఆధ్వర్యంలో శనివారం అనంతపురం నగరంలో పోలీస్ పరేడ్ మైదానంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కలెక్టర్ వినోద్‌కుమార్ రాపిడో ఈ-బైక్‌లు పంపిణీని ప్రారంభించారు. అనంతపురం నగరానికి మొత్తం 250 రాపిడో ఈ బైక్‌లు మంజూరు కాగా.. ఇందులో మొదటి విడతగా 20 బైక్‌లను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే, కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో దేశంలోనే తొలిసారిగా రాపిడో ఈ బైక్ లను అందజేసినట్లు తెలిపారు. ఒక్కో బైక్ ఖరీదు లక్ష 23 వేలు కాగా.. డౌన్ పేమెంట్ కింద రూ. 18 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. నెలకు రూ. 15 నుంచి 18 వేల వరకు ఉపాధి పొందే విధంగా దీనిని రూపొందించారన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా... అందరికీ రూ. 15 వేలు ఆర్థిక సాయం చేసిందన్నారు. ప్రతి ఒక్కరు దీనిపై సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఇంట్లో ఇంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మఒడి ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కలెక్టర్ వినోద్ కుమార్.వి మాట్లాడుతూ ప్రభుత్వం నగరాల్లో మహిళా రైడర్ల సేవల్ని ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాపిడో సంస్థతో ఒప్పందం చేసుకుందన్నారు. ఈ బైక్‌లు స్వయం సహాయక సంఘ కుటుంబ సభ్యుల స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహించడానికి సాధికారత కల్పించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. బ్యాంక్ నుండి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే నెలవారి ఈఎంఐలు ఉంటాయన్నారు. మూడు నెలల కాలానికి నెలకి వేయి రూపాయిల ప్రకారం రాపిడో ప్లాట్ ఫామ్ ఛార్జీలను మాఫీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, డిఆర్డీఏ పిడి శైలజ పాల్గొన్నారు.

ఉపాధి హామీ శ్రామికులతో యోగాంధ్ర..

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్ర పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో శనివారం ఉపాధి హామీ శ్రామికులతో పనిచేసే ప్రాంతంలోనే యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. యోగా వలన ఆరోగ్యం బాగుండటమే కాకుండా మానసిక ప్రశాంతత వుంటుందని పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకురాలు హేమలత, వాల్మీకి రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ తలారి కుల్లాయప్ప, సీనియర్ మేట్స్ గోపాల రెడ్డి, రామచంద్రారెడ్డి, మహానంద రెడ్డి పాల్గొన్నారు.

తల్లికి వందనంతో సర్వత్రా ఆనందోత్సాహం..

విశాలాంధ్ర-శింగనమల : 'ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం ఆనందం' శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన "తల్లికి వందనం"పథకం అర్హులైన ప్రతి విద్యార్థికి ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేశారు. గ్రామంలో ప్రతి ఇంట ఆనందం వ్యక్తం చేశారు. కకడవకల్లు గ్రామ టిడిపి నాయకుడు గోవర్ధన్ రాజు నాయకత్వంలో కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు.

ముస్లింల కబరస్తాన్‌కు ప్రహరీ నిర్మించండి..

ఎమ్మెల్యే కాలువకు ముస్లింల వినతి

విశాలాంధ్ర-కణేకల్లు : కణేకల్లు పట్టణంలో అత్యధికంగా ముస్లిం జనాభా ఉన్నది. తగిన రీతిలో మైనార్టీలకు కబరస్తాన్ (స్మశాన వాటిక) చాలా ఏళ్ల క్రితం ఏర్పాటైంది. ఇందులోనే ముస్లింలు తమ పెద్దల ఘోరీలు(సమాధులు) నెలకొల్పిన నేపథ్యంలో ప్రహరీ లేక జంతువులు స్వైరవిహారం, బయట వ్యక్తుల సంచారంతో అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. దాంతో కబరస్తాన్ సంరక్షణకు ప్రహరీ నిరాణానికి శ్రీకారం చుట్టాలని కణేకల్లు ముస్లిం కబరస్తాన్ అభివృద్ధి కమిటీ శనివారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసుల స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన స్పందించి ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తానని భరోసా ఇవ్వడంతో కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కమిటీ సలహాదారు షేక్. గౌస్, అధ్యక్షులు ఎస్.బషీర్, ఉపాధ్యక్షులు మొబైల్ బాషా, కార్యదర్శి బీఎండీ. జావిద్, సహాయ కార్యదర్శులు సీపీఐ గౌస్ పీర్, షాకీర్, సభ్యులు షాహన్ వాజ్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం..

విశాలాంధ్ర-అనంతపురం : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సిఎస్) అనంతపురం, వరల్డ్ బ్లడ్ డోనర్స్ డేను ఘనంగా జరుపుకుంది. వివిధ సేవా సంస్థలు, రక్తదాన శిబిరాల నిర్వాహకుల సేవలను గుర్తించి శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ తరపున రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గుత్తా కేశవ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని అవార్డు గ్రహీతలను సన్మానించారు. కార్యక్రమం మొదట పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సిఎస్ఆర్ సహాయంతో కొనుగోలు చేసిన ప్లేట్‌లెట్ అజిటేటర్, ఇంక్యుబేటర్‌లను ఆవిష్కరించారు. ఎం/స్ మోబిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు అందించిన పరికరాలు ప్రారంభించారు.

అనంతరం ప్రత్యేక అవార్డులను అమిలినేని సురేంద్ర బాబు (కల్యాణదుర్గం ఎమ్మెల్యే, సంవత్సరంలో 3,000 యూనిట్ల రక్తదానం), సిజిఎస్‌టి విభాగం (350 యూనిట్లు), ఎన్ఆర్‌టి, ప్రభుత్వ కళాశాల (జూనియర్, యూత్ రెడ్ క్రాస్‌లో 100% నమోదు), విష్ణు ప్రియ (ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, ప్రభుత్వ కళాశాల), సీనియర్ ఐ ఆర్ సి ఎస్ సభ్యుడు అలంబన జనార్ధన్‌లకు అందజేశారు. అనంతరం వివిధ స్వాత్యంత సంస్థలు, రక్త దాన సంఘాలు, సంస్థలు, కంపెనీలు, తదితర 81 రక్తదాన శిబిర నిర్వాహకులకు కృతజ్ఞతగా మెమెంటోలు బహుకరించారు. ఐఆర్‌సిఎస్ ఛైర్‌పర్సన్ కాపు భారతి మాట్లాడుతూ ఐఆర్‌సిఎస్ అనంతపురం రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో ఉందని, అందరి సహకారంతో మొదటి స్థానం సాధిస్తామని చెప్పారు. పవర్‌గ్రిడ్ ఏజీఎం వెంకన్న, సిఎస్ఆర్ ద్వారా ప్రజలకు మరింత సహాయం చేస్తామని తెలిపారు. ఆర్డీఓ కేశవ నాయుడు, తాను విద్యార్థి దశ నుండి సేవా కార్యక్రమాలు, రక్తదానంలో పాల్గొంటున్నానని, ఏటా రెండుసార్లు రక్తం దానం చేస్తానని చెప్పారు. రక్తదానానికి ముందుకు రావాలని ప్రజలను కోరారు. అసిస్టెంట్ కమిషనర్ సుందర రాజు, ఈ ఏడాది కూడా రక్తదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. వైస్ ఛైర్మన్ డాక్టర్ జి. లక్ష్మణ ప్రసాద, రక్త గ్రూపులు, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా గురించి వివరించారు.

రక్తదానం మనసుతో చేయండి

విశాలాంధ్ర-గుంతకల్లు : ప్రభుత్వ ఆసుపత్రిలో రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్, రక్తదాతల సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ గులాం మహమ్మద్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు రెడ్ డ్రాప్ గౌరవ అధ్యక్షులు ఇస్మాయిల్, డాక్టర్స్ జయవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ప్రజ్ఞ పవిత్ర,మల్లికార్జున, దెర్మటాలజీ అల్మన్ హాస్పిటల్ డౌలప్మెంట్ సభ్యులు వెంకటేష్, మాట్లాడుతూ రక్తం ఏ ఫ్యాక్టరీలో తయారు చేసేది కాదు కేవలం మనిషికి మనిషే మంచి మనసుతో సహాయం చేసుకోవాలన్నారు. ప్రజ్ఞ పవిత్ర, రెడ్ డ్రాప్ సభ్యులు ఫౌండర్ రెహమాన్135 వసారి, ప్రెసిడెంట్ గులాం మహమ్మద్ 48వసారి, టంగుటూరి రోషన్ 19 వ సారి, జాకీర్ హుస్సేన్ 9 వ సారి, మనోహర్ 5 వసారి. రక్తదానం చేసారు.అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అఖిలభారత చిరంజీవి యువత సీనియర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు గోపి,లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ రంజాన్, ప్రాణదాత సేవా సమితి తిప్పన్న,భారత రాజ్యాంగ అవగాహన వేదిక అధ్యక్షులు చంద్రశేఖర్, మరి కొందరు రక్తదాతలను సన్మానించారు. ప్రాణదాత సభ్యుడు హనుమంతు, రెడ్ డ్రాప్ ప్రధాన కార్యదర్శి షఫీ సభ్యుడు సయ్యద్ మహమ్మద్ రఫిక్, మైత్రి సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న సప్తగిరి మల్లి

విశాలాంధ్ర-ఉరవకొండ: రక్త దాతల దినోత్సవాన్ని సందర్భంగా ఉరవకొండ పట్టణానికి చెందిన సప్తగిరి మల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సప్తగిరి మల్లికార్జున నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో రక్తదానం చేయడం గురించి అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచి అత్యధిక మందిచే రక్త దానం చేయించినందుకు శనివారం అనంతపురంలో జరిగిన ఒక కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్ పర్సన్ కాపు భారతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్పర్సన్ కాపు భారతి రక్తదానంపై ప్రజల్లో అపోహలను తొలగించేలా శక్తి మేరకు కృషి చేయాలని అవార్డు గ్రహీతకు సూచించారు.

యోగాతో ఒత్తిడిని దూరం చేయండి..

విశాలాంధ్ర-కణేకల్లు: మండల పరిధిలోని ఎరుగుంట గ్రామం నందు శనివారం రోజున నిత్యం యోగ సాధన ద్వారా మానసిక ఒత్తిడి శారీరక అలసట దూరమై ఉల్లాసంగా ఉంటామని,, ప్రతీ ఒక్కరు తన జీవన శైలిలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని తెలుగుదేశం కార్యకర్త వన్నా రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కేంద్రాలలో మెగా యోగా రిహార్సల్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మహిళలు కూడా పాల్గొని యోగా చేశారు. ఈ నెల 21న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని యోగా రిహార్సల్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. యోగాకు గంట సమయం కేటాయిస్తే అనారోగ్యానికి దూరంగా ఉండొచ్చన్నారు. దీనిపై పంచాయతీ సెక్రెటరీ. సచివాలయ సిబ్బంది. విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

ప్రతిరోజు యోగా చేయాలి

విశాలాంధ్ర-బెలుగుప్ప : గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివరంజని, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పంచాయతీ కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మల్లికార్జునమాట్లాడుతూ యోగాసనాలు క్రమ పద్ధతులు చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం అవుతుందని ,యోగాసనాలు మన సాంస్కృతి సాంప్రదాయం గురించి భవిష్యత్ తరాలకు తెలియజేయాలి అన్నారు ప్రతిరోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ అనారోగ్య సమస్యలు లేకుండా హాయిగా ఉండొచ్చు అన్నారు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ భాగ్యలక్ష్మి టీచర్ తిప్పే స్వామి సచివాలయం ఉద్యోగిదేవేంద్ర టిడిపి నాయకులు ధనుంజయ రెడ్డి, పంచాయతీకార్యాలయ సిబ్బంది, ఆశా వర్కర్లుప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని శనివారం మహాత్మా గాంధీ జ్యోతిబాఫూలే హాస్టల్‌లో.. బీసీ హాస్టల్‌లో వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో దోమల నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా మిలాతీయాన్ డబ్లుడిపి. 25 అనే మందును పిచికారి చేయించారు. ఈ మందు 6 వారాల నుండి 2 నెలవరకు సమర్థంగా పనిచేస్తుందని దోమలను నివారిస్తుందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ మధుబాబు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడి మనువడి కేశఖండనకు హాజరైన నాయకులు

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని గుడిసెల గ్రామ సమీపంలో గల శ్రీ లక్ష్మీ చెన్నమయ్య స్వామి సన్నిధిలో సిపిఐ చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ మనవడు మనవరాళ్ల కేశఖండన కార్యక్రమానికి ఆదివారం ప్రత్యేక ఆహ్వానం మేరకు మండల వైసీపీ సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మొహమ్మద్ రఫీ, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, స్టాంప్ రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్, ప్రముఖ వ్యాపారవేత్త వెంకటరమణ గౌడులు హాజరై చిన్నారులు లక్ష్మి, చిన్న మహేశ్వర్, దివ్యశ్రీలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, రోషి రెడ్డి, భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, కర్ణాకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి..

- ఎస్‌టియు డిమాండు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను విద్యాశాఖ అధికారులు పరిష్కరించడంలో విఫలం చెందారని జిల్లా ఎస్‌టీయూ ఆధ్వర్యంలో ఆర్‌జెడి, డీఓకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా బదిలీ అయిన ఉపాధ్యాయులకు సాంకేతికంగా సమస్యలు తలెత్తాయని ఒక ప్లేస్‌కు ఇద్దరిని కేటాయించడం, పండిట్ లు, పీఈటిలు ప్రతి దఫా రేషనలైజేషన్‌కు గురవుతారన్నారు. అలాగే మున్సిపల్ పరిధిలోని ఎస్‌జిటి ఉపాధ్యాయులకు వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించాలని జెడి డీఈని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, మండల నాయకులు రాజు, మండల విద్యాధికారులు, మిత్రులు గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకుడు రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

కసాపురం దేవస్థానంలో నూతన గోశాలకు మార్కింగ్

విశాలాంధ్ర గుంటకల్: శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం కసాపురంలో తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లికి చెందిన దాత పరమేశ్వర సింగ్ దేవస్థాన సర్వే నెంబర్ 183 లో 75 ఐ75 అడుగుల విస్తీర్ణంలో సుమారు ఒక కోటి రూపాయలతో నూతన గోశాల నిర్మించుటలో భాగంగా శుక్రవారం సుబ్రహ్మణ్యం, స్తపతి దేవాదాయ ధర్మదాయ శాఖ, కర్నూల్ వారు, వాస్తు ప్రకారం మార్కింగ్ వేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ. కె. వాణి , ఆలయ సహాయ కార్యనిర్వాహణధికారి ఓ. వెంకటేశ్వరుడు, ఆలయ పర్యవేక్షకులు పి.వెంకటేశులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిడిఓ, డీ. హీరేహాళ్ వైద్యాధికారి శ్రావణకుమార్ అన్నారు. బొమ్మనహాళ్ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండడంలేదని మార్కెట్యార్డు మాజీ డైరక్టర్ కొత్తపల్లి మహేంద్ర ఆరోపించారు. శనివారం డిడిఓ శ్రావణ్ కుమార్ తనిఖీ చేయగా శనివారం కూడావైద్యురాలు శ్రీలక్ష్మి విధులకు రాకుండా అందుబాటులో లేక పోవడంపై జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లారు. వారి అదేశాల మేరకు వైద్యరాలు శ్రీలక్ష్మికి మెమో జారీ చేసినట్లు డిడిఓ తెలి పారు. రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు చేయాలని విధులకు హాజరు కాకుండా డూమ్మ కొడితే చర్యలు తప్పవు అని అయన హెచ్చరించారు. ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు.

ఘనంగా వికసిత్ భారత్ 2047 సభ

విశాలాంధ్ర-కణేకల్లు : వికసిత్ భారత్ 2047 కార్యక్రమం పట్టణంలో శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముఖ్య వ్యక్తులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి జింక వసుంధర దేవి, జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు మల్లారెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అమూల్యమైన మార్పులు చేసిందని అన్నారు. శు చిత్వ భారతం, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా, ఉజ్వలా, జనధన్, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక కీలక పథకాల ద్వారా కోట్లాది మందికి మోదీ ప్రభుత్వం మేలు చేసిందని వివరించారు. ప్రతి కార్యకర్త దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు సూచించారు. ఈ సభలో సీనియర్ నాయకులు పలువురు మండల నేతలు, బీజేపీ కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

కిటికిటలాడిన పెన్న అహోబిలం

విశాలాంధ్ర-ఉరవకొండ : పెన్నాహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారిని దర్శించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామి వారి బ్రహ్మరథోత్సవం కార్యక్రమం ముగిసి నెల రోజులు అయిన సందర్భంగా నెల పూజోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారి మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమేష్ బాబు తో పాటు ఆలయ ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలి..

– నీరు, నీడ,మెడికల్ కిట్ సౌకర్యాలు కల్పించాలి

– సీపీఐ, వ్యకాసం డిమాండ్

విశాలాంధ్ర– నల్లమాడ: ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచుతూ సకాలంలో బిల్లులు చెల్లించి కూలీలు పని చేసే చోట నీరు,నీడ, మెడికల్ కిట్ వంటి సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరప్ప, సీపీఐ మండల కార్యదర్శి వెంకటరమణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలం లోని చెరువు వాండ్ల పల్లి గ్రామసమీపంలో చేపట్టిన ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఉపాధి హామీ కూలీలతో పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీలు మాట్లాడుతూ దాదాపు 8 వారాల నుంచి బిల్లులు రావడం లేదని తెలపగా వెంటనే ఎంపీడీఓ దృష్టికి తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన రామకృష్ణ అనే కూలి పని చేస్తూ బీపీ ఎక్కువ కావడంతో పడిపోవడం జరిగింది. పడిపోయిన కిష్టప్పను నల్లమాడ 30 పడకలల ఆస్పత్రికి తీసుకెళ్లగా వైద్య పరీక్షలు చేసి సీరియస్‌గా ఉందని తెలపడం తో మెరుగైన అనంతపురం ఆస్పత్రికి తరలించా రన్నారు. ఆరోగ్యం కుదుట పడకపోవడంతో తిరుపతి ఆసుపత్రికి వైద్య పరీక్షలు నిమిత్తం తరలించినట్లు తెలిపారు. ఈ విషయాన్నీ జిల్లా పీడీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరినట్లు వెల్లడించారు. మండల అధికారులు ఉపాధి హామీ పథకం కూలీలకు అవసరమైన పనిముట్లు, మెడికల్ కిట్,నీడకు టెంట్లు అందుబాటులో ఉండేటట్లు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో నల్లమాడ, ఓడిచెరువు మండల సీపీఐ, వ్యవసాయ కార్యదర్శులు రామచంద్ర. బి.నాగేంద్ర, బి.నాగేంద్ర. జాయింట్ సెక్రెటరీ, ఎం.రామాంజనే యులు, గంగాధర, మూడే బాలాజీ నాయక్. జీఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

తల్లికి వందనంతో ఇంటింటా సంతోషం

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

విశాలాంధ్ర–కదిరి: మండల పరిధిలో ముత్యాల చెరువు సమీపాన నిర్మిస్తున్న మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాల, హాస్టల్ భవనాలను శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పరిశీలించారు. 2014–2019లో టిడిపి ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో దాదాపు 18కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారన్నారు. పది సంవత్సరాల నుండి అర్ధాంతంగా నిలిచిపోవడంతో మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అదనంగా ఏడు కోట్ల రూపాయలు హెచ్చించి త్వరలోనే మైనార్టీ పాలిటెక్నికల్ కళాశాలను ప్రారంభిస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సరిగా లేనప్పటికి ఇచ్చిన మాట కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. తల్లికి వందనంతో వాడవాడలా ఇంటింటా సంతోషంగా ఉంటే జగన్ మోహన్ రెడ్డి వెకిలి చేష్టలతో నవ్వులు మానుకోవాలని హితువు పలికారు. నారా చంద్రబాబు నాయుడు నీతి నిజాయితీ నిబద్ధతతో నిత్యం ప్రజల జీవితాలలో మార్పు తీసుకు రావడానికి అనునిత్యం కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైసిపి పార్టీకి నూకలు చెల్లాయ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివిఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్.కే కిరణ్ కుమార్, టిడిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేది రక్తదానం

విశాలాంధ్ర–కదిరి: ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేది రక్తదానమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రక్తదానానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్క రక్తదాతకు పేరు పేరునా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీవిఎస్ శర్మ మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఆస్పత్రి సిబ్బందితోపాటు అఖిల భారత చిరంజీవి యువత,రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి టీమ్ సభ్యులు,రెడ్ ఫ్లస్,శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి, ఫ్రెండ్స్ టు సపోర్ట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

ఏడుకొండలస్వామి ఏడు శనివారాల వ్రతములు

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని శ్రీనివాసనగర్లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జూలై 12వ తేదీ నుండి సెప్టెంబర్ 6వ తేదీ వరకు ప్రతి శనివారంఏడుకొండల స్వామివారి పూజా కార్యక్రమాన్ని, ఏడు శనివారాల వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త చర్మంశెట్టి జగదీష్ ప్రసాద్, అర్చకులు రాజేష్ ఆచార్యులు, జింకా రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రతి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామని వ్రతము చేయు మహిళలు దేవాలయంలోని అర్చకులను సంప్రదించాలని తెలిపారు. పది సంవత్సరాల నుండి ఈ వ్రతములను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వ్రతం ఉంటుందని తెలిపారు. వివాహం, సంతానం , కుటుంబ కష్టాలు కూడా తొలుగుతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 9440355720కు గాని 9985245013 కు గాని సంప్రదించాలని తెలిపారు.

పేదల పక్షాన సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ సీపీఐ

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

ఘనంగా సిపిఐ మండల మహాసభ

విశాలాంధ్ర–తలుపుల: మండల కేంద్రంలో శనివారం సిపిఐ రెండో మండల మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ హాజరయ్యారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ ఎల్లప్పుడూ పేదల పక్షాన పోరాటాలు చేస్తూనే ఉంటుందన్నారు. ఇతర పార్టీల్లో పదవుల కోసం సూట్ కేసులు మోసే నాయకులు పేద ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం ప్రథమ చికిత్స కిట్లు, మజ్జిగ ప్యాకెట్లు తాగునీరు సౌకర్యం లేక ఉపాధి కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఐట్రేపల్లికి చెందిన కదిరయ్య ఉపాధి కూలీ ఉపాధి పని చేస్తూ మృతి చెందినా ఇంత వరకు ఏ అధికారి ప్రజాప్రతినిధి అతని కుటుంబాన్ని పరామర్శించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీనీవా కాలువ నీరు రాకపోవడంతో రైతులు పంటలు అప్పుచేసి పంటలు పండిస్తుంటే చేతకొచ్చే పంటలు బోర్లలో నీరు లేక ఎండిపోతుండగా గత్యంతర లేక బెంగుళూరు హైదరా బాదుకు పోయి కూలిగా మారే పరిస్థితి నెలకొందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతసేపు వారి పార్టీలకు సంబంధించిన విషయాలు ప్రచారాలు చేసుకోవడం తప్ప చేసేదేం లేదన్నారు. బీజేపీ పార్టీ ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కులమతాలకు చిచ్చుపెట్టే పనిని పెట్టుకుందని.. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కదిరి నియోజవర్గ కార్యదర్శి పవన్ వ్యకాసం జిల్లా కార్యదర్శి కదిరప్ప, ఏఐటీయూసీ మధు, స్థానిక నాయకులు మండల కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యులు హసన్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్వీ రమణ, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అశోక్, మండల సహాయ కార్యదర్శిలు సిద్దయ్య, ఖాదర్ భాషా, ఖాదర్ హుస్సేన్, హుస్సేన్ భాష, వెంగముని తనకల్లు మండల కార్యదర్శి రెడ్డప్ప, గాండ్లపెంట మండల కార్యదర్శి శ్రీరామ నాయుడు, చంద్ర పాల్గొన్నారు.

సీపీఐ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర–తలుపుల: వేమయ్య యాదవ్ ఆదేశాల మేరకు నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల కార్యదర్శిగా జగలి ఈశ్వరయ్య సహాయ మండల కార్యదర్శిలుగా సిద్దయ్య, ఐట్రేపల్లి వెంకటనారా యణ, ఖాదర్ బాషా, జిల్లాకార్యవర్గ సభ్యులు హసన్, ఎల్వి రమణ, ఇమామ్ భాష, విశాలాంధ్ర విలేఖరి వీరి నారాయణ, అశోక్, నాగమణి, వెంకటనారాయణ, ఖాదర్ హుస్సేన్, రబియా, ఖాజాబీ ఎన్నుకున్నారు. వీరంతా పార్టీ కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని నిరుపేదల సమస్యలపై పోరాటాలు చేస్తామని తెలియజేశారు. అనంతరం వివిధ పార్టీల నుండి సిపిఐ లోకి దాదాపు 20 మంది పార్టీ లోకి చేరిన వారిని జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆధ్వర్యంలో కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయండి..

సిపిఐ పార్టీ మండల కార్యదర్శి

చెల్లా శ్రీనివాసులు

నాణ్యమైన విత్తన వేరుశనగకాయలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర–ముదిగుబ్బ : మండల కేంద్రంలోని వ్యవసాయ గోడౌన్లో నిలువ ఉంచిన సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను, శనివారం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చెల్లా శ్రీనివాసులు పరిశీలించి అవి నాణ్యత లేకపోవడంతో, అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే మండల రైతుల సంక్షేమం దృష్ట్యా,

విద్యార్థులకు నెల రోజులపాటు ఉచిత కంటి పరీక్షా శిబిరం

విశాలాంధ్ర–ధర్మవరం : పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 16వ తేదీ నుండి జూలై 15వ తేదీ వరకు (నెల రోజులు పాటు) ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు కంటి వైద్య నిపుణులు, రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి సంకారపు నరసింహులు తెలిపారు. పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీ మధు కంటి వైద్యశాలలో వారు విలేకరులతో మాట్లాడుతూ చక్కటి కంటిచూపు–చక్కటి విద్యకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అదేవిధంగా కళ్ళజోడు వాడుతున్న వారు సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకొని, అనుగుణంగా కళ్ళజోడు మార్పించు కోవాలని స్పష్టం చేశారు. అప్పుడే చదువులో బాగా రాణించాలంటే చక్కటి కంటిచూపు ఎంతో అవసరమని తెలిపారు. పాఠశాలల్లో బోర్డుపైన అక్షరాలు సరిగా కనపడని వారు, కొత్తగా కంటి పరీక్షలు చేయించుకోవా లని తెలిపారు. అందులో దృష్టిలోపాన్ని గుర్తిస్తే కళ్ళజోడు తప్పక ఉపయోగించవలసి ఉంటుంది అని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరమును విద్యార్థులందరూ ఉపయోగించుకొని చక్కటి కంటిచూపుతో చక్కటి విద్యను పొందాలని తెలిపారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం ..

విశాలాంధ్ర–ధర్మవరం: రైతుల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రేగాటిపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులైన రైతులకు వేరుశనగ విత్తన మూటలను స్వయంగా వారు పంపిణీ చేశారు. తొలుత వేరుశెనగ విత్తన కాయలు లను వారు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. రైతుల ద్వారా నాణ్యతలేని విత్తనాలను వస్తే వాటిని వెనక్కి తీసుకొని నాణ్యమైన విత్తనాలను తిరిగి ఇవ్వాలని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా కల్తీ విత్తనాలకు చెక్ పెట్టాలన్నారు. ప్రతి రైతుకు మద్దతుగా తమ ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు.

బాల కార్మికులు ఎక్కడా ఉండరాదు

సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర–ధర్మవరం : బాల కార్మికులు ఎక్కడ కూడా ఉండరాదని, బాలలను పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా అది నేరమవుతుందని సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలోని ఎన్జీవో హోం లో సమావేశ భవనంలో అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలలను పనిలో పెట్టుకుంటే మూడేళ్ల జైలు శిక్షతోపాటు 20వేల రూపాయలు జరిమానా విధించ వచ్చునని తెలిపారు. కావున వ్యాపారులు, పరిశ్రమల్లో బాలలను పనిలో ఉంచుకోరాదని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల భవిష్యత్తును దిష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా చదివించాలని, ప్రభుత్వం కూడా అన్ని రకాల సంక్షేమ పథకాలను అందిస్తోందని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు బాలసుందరి, కృష్ణమూర్తి, బిల్లే రవిచంద్ర, పురపాలక ప్రాజెక్ట్ మేనేజర్ విజయభాస్కర్ పాల్గొన్నారు.

24న ధర్మవరంలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర–ధర్మవరం: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సమితి సౌజన్యంతో ధర్మవరం పట్టణంలో జూన్ 24వ తేదీ మంగళవారం ఉదయం నుండి భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ధర్మవరం సిఎన్బి కళ్యాణ మండపంలో నిర్వహిస్తామని తెలిపారు. జాబ్ మేళాలో 50కి పైగా ప్రఖ్యాత కంపెనీలు పాల్గొంటాయని, ఇందులో 2000కిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, నియోజకవర్గ యువత పూర్తిగా వినియో గించుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా తమ విద్యార్హత పత్రాల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వర్క్‌రూట్ సహకారంతో జాబ్ మేళా నిర్వహించబడుతుందని, మరిన్ని వివరాలకు 96032 32977 సంప్రదించాలన్నారు. ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఇదొక గొప్ప అవకాశమని తెలిపారు.

వైసీపీ బలోపేతానికి పాటుపడాలి

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర–ధర్మవరం: వైసీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరి కృషి ఎంతో అవసరమని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇటీవల వైఎస్ఆర్సిపి ధర్మవరం పట్టణ క్లస్టర్–2 అధ్యక్షుడిగా కోటిరెడ్డి బాలిరెడ్డిని నియమించడంతోపాటు పట్టణ కమిటీని కూడా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే నివాసంలో జరిగింది. అనంతరం అందరూ కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్య క్షులు మద్దిలేటి మల్లికార్జున, కత్తే పెద్దన్న, నాయకులు చాంద్ బాషా, సుభాన్‌భాష, చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, చింతా మారుతి, కడప రంగస్వామి, గోరకాటి పురుషోత్తం రెడ్డి, బాలం గోపాల్, బడన్నపల్లి కేశవరెడ్డి, తిరుమల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడికి పరామర్శ.. పట్టణంలోని సిద్దయ్యగుట్ట లో గల వైఎస్ఆర్సిపి వాడు ఇంచార్జ్ కుమారస్వామి అనారోగ్యంతో బాధ పడుతున్న విషయాన్ని తెలుసుకున్న కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ప్రైవేట్ పాఠశాలల అక్రమాలను అడ్డుకోండి..

ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండలో రెండవ శనివారం ప్రభుత్వ సెలవు రోజు అయినప్పటికీ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్న శాంతినికేతన్, బ్రిలియన్స్ పాఠశాలల విద్యార్థులను ఇంటికి పంపించి ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షులు రొద్దం శివకుమార్ బంద్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు ఇష్టారాజ్యంగా పాఠ్యపుస్తకాల పేరుతో 5 వేల నుంచి రూ.10 వేల వరకు, ఫీజులు 10 వతరగతికి 30 వేల నుంచి 50 వేల వరకు వసూలు చేస్తున్నా అధికారులు ఇంకా నిద్ర మత్తులోనే ఉన్నారని మండిపడ్డారు.

వేసవికాలం సెలవులు అయిపోయాయి జూన్ 12 వచ్చింది.. స్కూల్ రీఓపెన్ అయినాయి అనే విషయం మీకు గుర్తు ఉందా అని విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలను పర్యవేక్షణ చేసి ఫీజు పట్టికలను ఆఫీసు ముందర ఏర్పాటు చేయించి అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరారు. లేని పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, నాని, వరుణ్, విశాల్,గిరి,గణేష్, ఉపేంద్ర పాల్గొన్నారు.

యోగాతోనే మానసిక ప్రశాంతత

విశాలాంధ్ర–రొళ్ల : ప్రతి ఒక్కరు తమ జీవనశైలిలో యోగా అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత ఉంటుందని తహసీల్దార్ షేక్షావలి,ఎంపీడీవో నాగేశ్వరశాస్త్రి తెలిపారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగ భాగం కావాలన్నారు. యోగ అభ్యర్థనపై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సన్నమ్మ,ఏపీఓ ఓబుళప్ప, తెదేపా రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప, టీడీపీ మండల కన్వీనర్ దాసిరెడ్డి మడకశిర మార్కెట్ యార్డ్ చేర్మెన్ బి.ఎన్ గురుమూర్తి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న, క్లస్టర్ ఇంచార్జ్ భరత్,కొ–ఆర్డినేటర్ రామకృష్ణ, వైస్ సర్పంచ్ ఎల్కేపల్లి రాజు పంచాయతీ కార్యదర్శి బాబురావు పాల్గొన్నారు..

వాహనదారులు రికార్డులు ఉంచుకోవాలి

విశాలాంధ్ర–అమరాపురం : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఎస్సై ఇషాక్ బాషా తన సిబ్బందితో కలిసి శనివారం వాహనాలను తనిఖీ చేపట్టారు.. వారు ద్విచక్ర వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాలకు ఇన్సూరెన్స్‌ను కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను ధరించాలని, కారు జీప్ డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు బెల్టు ధరించాలని, ఎస్సై ఇషాక్ బాషా తెలిపారు. వాహనదారులు ప్రతి ఒక్కరు కూడా రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఇషాక్ బాషా, ఏఎస్ఐలు రామాంజనేయులు, రమణ, జమేధర్ మధుసూదన్ పాల్గొన్నారు.

కొంకల్లు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు..

విశాలాంధ్ర–గుడిబండ : మండల పరిధిలోని కొంకల్లు శ్రీ ఆంజనేయస్వామి కి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి పాలభిషేకం నెయ్యి అభిషేకం నిర్వహించారు. పురాతన కాలంలో వెలసిన స్వామి వారికి ప్రతి శనివారం, మంగళవారం భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుంటుంటారు. శనివారం కర్ణాటక రాష్ట్రం పావగడ తాలూకా ఓబులాపురం గ్రామానికి చెందిన లింగమ్మ నరసింహప్ప కుమారుడు వీరచిన్న, లతమ్మ దంపతులు కోరిక నెరవేర్చిన స్వామి వారికి ప్రత్యేక పూజలు, మహాభిషేకం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

ఇద్దరు హాస్టల్ విద్యార్థులు అదృశ్యం

గంట వ్యవధిలోనే ఛేదించిన ముదిగుబ్బ అర్బన్ సీఐ

విశాలాంధ్ర–ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలం నాగుల గుబ్బల గ్రామానికి చెందిన గొడుగు అమీర్ కుమార్లు గొడుగు బాబా (12) గొడుగు జోష్ (8) మండల కేంద్రంలోని రమణ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్నారు, వేసవి సెలవుల అనంతరం రెండు రోజుల క్రితం వారి తల్లిదండ్రులు ఇద్దరు పిల్లలను రమణా పబ్లిక్ స్కూల్ హాస్టల్‌లో చదువుకోవడానికి వదిలిపెట్టారు. శనివారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో స్కూలు యాజమాన్యం అబ్జర్వేషన్ లేకపోవడంతో పిల్లలు ఇద్దరూ కనిపించకుండా పోయారు. రమణా స్కూల్ యాజమాన్యం, పిల్లలు కనిపించట్లేదని స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులకు విషయం చేరవేశారు. విద్యార్థుల తల్లి గొడుగు కాసింబి ముదిగుబ్బ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, అర్బన్ సీఐ శివరాముడు వెంటనే స్పందించి తన సిబ్బంది సహాయంతో గాలిస్తుండగా పిల్లలు ఇద్దరూ కాలినడకన, నాగులు గుబ్బల వైపు నడుచు కుంటూ పోతుండగా పట్టుకుని తల్లికి అప్పగించారు. ప్రజలు సీఐని మెచ్చుకున్నారు.

లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 2025 –26 సంవత్సరమునకు నూతన కమిటీని ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఆకులేటి రమేష్ బాబు, కార్యదర్శిగా వి.నాగేంద్ర, కోశాధికారిగా కె. వెంకటేష్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. క్లబ్బు సభ్యులుగా బండి బాబు, ఎం.వెంకట పార్థసారథి, ఆర్.జి. వెంకటేశులు సభ్యత్వం కలిగిస్తూ తీర్మానం చేశారు. కమిటీ వేణుగోపాలచార్యులు అధ్యక్షతన నిర్వహించారు. నూతన కమిటీ వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అభివృద్ధికి అహర్నిశం పాటుపడతామని, వివిధ సేవా కార్యక్రమాలను కూడా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రస్థాపకులు పీట్లా వెంకటస్వామి, మోహన్ దాస్, పళ్లెం వేణుగోపాల్, గోశే రాధాకృష్ణ, రాజగోపాల్, పుట్లూరు నరసింహులు, రాజీవ్ నేత పాల్గొన్నారు.

అగ్నివీర్ మురళీ నాయక్ కుటుంబానికి రూ.25 లక్షల చెక్కు పంపిణీ

విశాలాంధ్ర–గోరంట్ల : జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, పాలకొండ జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణల చేతుల మీదుగా పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు రూ.25 లక్షల రూపాయల చెక్కును మురళి నాయక్ తల్లిదండ్రులు శ్రీరామ్ నాయక్ జ్యోతి బాయిలకు శనివారం గోరంట్ల మండలంలోని కల్లితండాకు చేరుకుని అందజేశారు, అలాగే ఆపరేషన్ సిందూర్‌లో జమ్ము కాశ్మీర్ సరిహద్దులో పాకిస్తాన్ సైనికులు జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందిన మురళినాయక్‌కు నివాళులు అర్పించారు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అనంతరం మీడియాతో ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామని,కల్లితాండాను మురళినాయక్ తాండాగ త్వరలో మారుస్తామని, ప్రతి జిల్లా కేంద్రం గోరంట్లలో మురళినాయక్ విగ్రహన్ని పెట్టాలని వినతులు వచ్చాయన్నారు, సియం చంద్రబాబు, డిప్యుటి సియంతో కలసి విషయం మాట్లాడుతామన్నారు, దేశం కోసం ప్రాణాలు వదిలిన వీర జవాన్ మురళికి నివాళులు అర్పించామన్నారు,ఈ కార్యక్రమంలో అహుడా ఛైర్మెన్ వరుణ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శీ చిలకం మధుసూదన్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తిరుపతి నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి కాయగూరల లక్ష్మీపతి, బోయ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ అంకె ఈశ్వర్, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్, కదిరి నియోజకవర్గం ఇంచార్జ్ భైరవ ప్రసాద్, బ్లూ మూన్ శంకర్, గవ్వల శ్రీనివాసులు, వీర మహిళలు పెనుగొండ శ్రీదేవి, గోరంట్ల కావేరి, అనంతపురం చెందిన మహాలక్ష్మి, శరణ్య, మంజుల, శైలజ, జిల్లా కార్యదర్శి సురేష్, మండల అధ్యక్షులు సంతోష్, పెనుకోండ నియోజకవర్గ జనసేన నాయకుడు కుమార్, సమాజ సేవకులు సత్యసాయి భజన మండలి జిల్లా కన్వీనర్, సామాజిక సేవకులు విజయలక్ష్మి పాల్గొన్నారు.

హిందూ స్మశాన వాటిక స్థల పరిశీలన

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలో స్మశాన వాటిక స్థలాల తీవ్ర లోపం కారణంగా శవ సంస్కార కార్యక్రమాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టి సారించారు ఫోనిక్స్ కంపెనీ ప్రతినిధి రుద్ర కుమార్ తో చర్చించారు. ఈ మేరకు మంత్రి ఆదేశాల మేరకు ఫోనిక్స్ కంపెనీ ప్రతినిధి రుద్రకుమార్ కలిసి మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పట్టణంలోని డంప్‌యార్డ్ ప్రాంతాన్ని సందర్శించారు. శాంతమైన వాతావరణంతో ఉండటమే కాక, దహన సంస్కారాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయగలిగే సామర్థ్యం ఉన్న ప్రాంతమని నిపుణుల అభిప్రాయమని వారు వెల్లడించారు. అక్కడ అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించారు. కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ. వీరేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేష్, జిల్లా మైనార్టీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, డోలా రాజారెడ్డి, వీరనారప్ప, జూటూరు వెంకటేష్, పోతుకుంట రాజు, చంద్రమౌళి, నారప్ప, పవన్ కుమార్ రెడ్డి, చంద్ర మహేష్, బోయ నర్సింహులు, వడ్డే శీన, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా క్రికెట్ జట్టుకు ధర్మవరం బాలిక ఎంపిక

విశాలాంధ్ర– ధర్మవరం: పట్టణంలోని ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్లో ప్రాక్టీస్ చేస్తున్న మైత్రి అండర్ 19 బాలికల విభాగంలో నెల్లూరులో ఈ నెల 18 నుండి 24వ తేదీ వరకు జరిగే జిల్లా క్రికెట్ టోర్నమెంటులో అనంతపురం జట్టుకు ఎంపికైందని ఆర్డిటి క్రికెట్ కోచ్ రాజశేఖర్ తెలిపారు. ఈక్రీడల్లో రాణించాలంటే డబ్బు లేకపోయినా ఆర్డిటి ఆదుకోవడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. క్రికెట్ జట్టుకు ఎంపికైన మైత్రి మాట్లాడుతూ ఆర్డిటి సంస్థకు కోచ్‌కు రుణపడి ఉంటానని వెల్లడించారు.

ప్రతి ఒక్కరూ యోగాను పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగుచేసుకోవాలి

- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి
- ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూసేలా సీఎం చంద్రబాబు చేస్తున్నారు..
- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్



విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం నగరంలో దివ్యాంగులతో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది. యోగాంధ్రలో భాగంగా అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్ చేత యోగ మాస్టర్ ట్రైనర్స్ యోగాసనాలు వేయించారు. దివ్యాంగులు, పింఛన్ దారులు, వృద్ధులు ఏ విధంగా యోగా చేయాలన్నది యోగా మాస్టర్ ట్రైనర్లు ఆసనాలు వేసి చూపించారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్ కూడా ఆసనాలు వేసి దివ్యాంగులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ యోగాను రోజు పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగుగా పెట్టుకుందా మన్నారు. ప్రతి ఒక్కరికి యోగా ఉపయోగంగా ఉంటుం దన్నారు. అనంతలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమం చక్కటి అవగాహనతో ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రస్థాయిలో కార్యక్రమాన్ని అనంతపురంలో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలిపారు. శిక్షణ ఇచ్చిన టీచర్లు, వెల్ఫేర్ అధికారులు అందరూ పెద్ద ఎత్తున ఇక్కడ పాల్గొని విజయవంతం చేశారన్నారు. దివ్యాంగులు ఎవరెవరు ఎలాంటి ఆసనాలు చేయగలుగుతారో అవగాహన కల్పించినట్లు చెప్పారు.

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం మన వైపు చూసేలా ఈరోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీన విశాఖపట్నంలో దాదాపు 3 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కార్యక్రమం జరుపుకుంటు న్నామన్నారు. అనంతపురంలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులను, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను, యోగా మాస్టర్ ట్రైనర్లను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్ శాలువా కప్పి మెమొంటోలను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, డీఆర్ఓఏ మాలోల, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, డీఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డీఓ కేశవనాయుడు, డీఆర్డీఏ పిడి, సమగ్ర శిక్ష ఏపీసి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, ఆయుష్ డాక్టర్స్ డా.రామ్ కుమార్, డా.లాల్యానాయక్, యోగా గురువులు కృష్ణవేణి, ఆంజనేయులు, ఇంతియాజ్, రాజశేఖర్ రెడ్డి, చలపతి, దివాకర్, చెన్నకేశవులు, రవికుమార్ పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు..

విశాలాంధ్ర-శింగనమల: మండలంలోని నిదనవాడ సమీపంలో పెన్నా నది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారంటూ నిదనవాడ గ్రామానికి చెందిన రైతులు,గ్రామస్తులు శింగనమల పోలీసులకు ఫోన్ ద్వారా తెలిపారు.దీంతో శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్సై విజయ్ కుమార్ తమ సిబ్బందితో హుటాహుటీన నిదనవాడ సమీపంలోని పెన్నా నది పరివాహక ప్రాంతంలో ఇసుక తరలిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పెద్దవడుగూరు మండలంలోని చిత్రచేడు గ్రామ సమీపంలో ప్రభుత్వం ఇసుక రీచ్ ని ఏర్పాటు చేసిందని అందులో భాగంగా ఇసుక తరలిస్తున్నారని మిధునవాడ గ్రామానికి చెందిన రైతులు తెలిపారు.అయితే శింగనమల మండల పరిధిలోని నిదనవాడ ప్రాంతం వైపు ఇసుక తరలించకూడదని వారికి తెలిపారు.ప్రభుత్వం ఇసుక రీచ్ అనుమతి ఇచ్చిన ప్రాంతంలో మాత్రమే ఇసుకను తరలించాలని ఇసుక రీచ్ ఏర్పాటు దారులకు తెలిపామన్నారు. నిదనవాడ రైతన్నలు ఇప్పటికే బోరు బావుల్లో నీరు అడగండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇసుక తరలిస్తే తమ బోరుబావుల్లో నీరు పూర్తిగా తగ్గిపోతుందని రైతులు సీఐ దృష్టికి తెచ్చారు. విషయం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏటువంటి సమస్యలు తలెత్త కుండా చేస్తామని శింగనమల సీఐ రైతులకు గ్రామస్తులకు హామీనిచ్చారు.అయితే ఎవరు కూడా చట్టాన్ని తమ చేతులలోకి తీసుకోకూడదని ఏవరైనా చట్టానికి విరుద్ధంగా అక్రమ ఇసుక తరలిస్తున్నారని తెలిసిన వెంటనే మైన్స్ అండ్ జియాలజీ శాఖ,రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖా ధికారులకు సమాచారం అందించాలని వెంటనే అధికారులు అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.దీంతో నిదనవాడ గ్రామస్థులకు సీఐ హామినివ్వడంతో శాంతించారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

విశాలాంధ్ర-పెనుకొండ : పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మున్సిపాలిటీలోని వివిధ వార్డులకు సంబంధించిన నాయకులు కార్యకర్తలతో టీడీపీ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు సమావేశం నిర్వహించి, శుక్రవారం సూపర్ సిక్స్‌లో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా వివిధ లబ్ధిదారులకు వారి అకౌంట్లో నగదు బదిలీ జమ చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకి కృతజ్ఞతలు తెలియజేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లి అకౌంట్‌లో డబ్బు జమ చేశామని సచివాలయాల వారిగా జాబితా పొందుపరిచామని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఇప్పటికే పెంక్షన్లు పెంపు, దీపం -2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగులకు డిఎస్సీ నోటిఫికేషన్, ఉచిత ఇసుక,ఈ నెలాఖరులోగా రైతు సుఖీభవ పథకం అమలు, ఆగష్టు15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. మంత్రి సవిత ఆదేశాల మేరకు ఇంటి స్థలం ఉండి ఇల్లు లేనివారు,ఇంటి స్థలం లేని వారు, గృహాలు మంజూరు కొరకు అర్హులైన లబ్ధిదారులను వార్డుల వారీగా గుర్తించాలని, ఇప్పటికే హౌసింగ్ అధికారులు సర్వేలు చేయడం జరిగిందని, ఇంకా లబ్ధిదారులు ఉంటే నాయకులు వార్డుల వారీగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రామకృష్ణప్ప, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, కౌన్సిలర్ హనుమంతు, నాయకులు త్రివేంద్ర, రామలింగ, అస్లాం, చంద్రకాంతమ్మ, సుబ్రహ్మణ్యం, పులుగూర శ్రీనివాసులు, రఘు, ఈశ్వరయ్య, కొండాపురం వేణు, నజీర్, బండా నూర్, ఇక్బాల్, లక్ష్మి దేవమ్మ, బోయ రాము పాల్గొన్నారు.

అన్నప్రసాదానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత..

విశాలాంధ్ర-గుంతకల్లు: కసాపురం లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో స్వామి అమ్మవార్లకు అర్చకులు చెన్నకేశవ రాకేశ్ స్వామి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వక్సేన వినాయకుడికి సంకటహర చతుర్ద పురస్కరించుకొని అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయచూరు నుంచి వచ్చిన భక్తులు ఆలయ ధర్మకర్తలకు సి రవికుమార్, ఎం దత్తాత్రేయ వీరి కుటుంబ సభ్యులు స్వామి అమ్మవారి నిత్య సేవకు 5116 రూ.నిత్య అన్న ప్రసాద సేవకు రూ.5216లు స్వామి అమ్మవారి తీర్థ ప్రసాదాల కోసం అందజేశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ఇంతటి పవిత్రమైన రాతి దేవస్థానానికి మహా అద్భుత సంకల్పంతో ఈ ఆలయంలో అన్నదాన పుణ్య కార్యానికి శ్రీకారం చుట్టి మనకందించిన ఆలయ ధర్మకర్తలు తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులకు ధర్మ కార్యానికి చేయూతనిద్దాం.. ఈ కార్యంలో భక్తులు భాగస్వాములు కావాలని చిరునవ్వుతో ఆనందంతో ముందుకు రావాలని అన్నారు. అనంతరం పరశురాముడు మాట్లాడుతూ ప్రతి భక్తుడు ఆకలితో వెళ్లకుండా కడుపునిండా భోజనం చేసి వెళ్లాలని కోరారు. దైవ సంకల్పంతో నిత్య అన్న ప్రసాద వితరణ 864 వ రోజు ఈరోజు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అన్నదాన సేవకులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

ఉచితంగా పరికరాల పంపిణీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : దివ్యాంగులు, వృద్ధులకు ఉచితంగా పరికరాలు అందించనున్నట్లు ఎంపీడీఓ విజయ భాస్కర్ శనివారం తెలిపారు. మండలంలో ఉన్న దివ్యాంగులు, వృద్ధులు ఈనెల 16న రాయదుర్గం కనేకల్ రోడ్డులోని ఆదర్శ పాఠశాలలోనిర్వ హించనున్న కార్యక్రమంలో దివ్యాంగుల సదరం సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాఫీలు రెండు సెట్లు, నాలుగు ఫొటోలు, అలాగే వృద్ధు లైతే ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాఫీలు రెండు సెట్లు, నాలుగు ఫొటోలు ఇవ్వాలన్నారు. వైకల్యాన్ని పరీక్షించి చేతికర్రలు, వాకర్లు, వినికిడి పరికరాలు పంపిణీ చేస్తారని, ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు.

చంద్రబాబు, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్‌లోని టిడిపి కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లోకేష్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు, నలుగురు పిల్లలు ఉన్న తల్లికి, "తల్లికి వందనం" కింద చంద్రన్న రూ.60 వేలు. బ్యాంకు ఖాతాలలో జమ చేశారు గత ప్రభుత్వ 5 ఏళ్ళలో వేసిన డబ్బు, చంద్రబాబు ఒక్క ఏడాదిలో వేసారు.. ఆ కుటుంబానికి ఒక్కసారిగా రూ.60 వేలు వచ్చాయి.గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మహిళలని గౌరవిస్తూ, వారి ఖాతాల్లో ఒకే రోజు రూ.10 వేల కోట్లు వేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలని గౌరవిస్తోందు అని బిటీ రమేష్, రైస్ మిల్ చంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెరువు సంఘం అధ్యక్షులు రమేష్ ,రైస్ మిల్ చంద్ర, ముజ్జు,టౌన్ కన్వీనర్ అనిల్, పార్టీ కార్యకర్తలు ప్రజలు చిన్నపిల్లలు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలి

- నీరు, నీడ, మెడికల్ కిట్ సౌకర్యాలు కల్పించాలి
- సీపీఐ, వ్యకాసం డిమాండ్

విశాలాంధ్ర-నల్లమాడ: ఉపాధి హామీ కూలీలకు పను దినాలు పెంచుతూ సకాలంలో బిల్లులు చెల్లించి కూలీలు పని చేసే చోట నీరు,నీడ, మెడికల్ కిట్ వంటి సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరప్ప, సీపీఐ మండల కార్యదర్శి వెంకటరమణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలం లోని చెరువు వాండ్ల పల్లి గ్రామసమీపంలో చేపట్టిన ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఉపాధి హామీ కూలీలతో పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీలు మాట్లాడుతూ దాదాపు 8 వారాల నుంచి బిల్లులు రావడం లేదని తెలపగా వెంటనే ఎంపీడీఓ దృష్టికి తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన రామకృష్ణ అనే కూలి పని చేస్తూ బీపీ ఎక్కువ కావడంతో పడిపోవడం జరిగింది. పడిపోయిన కిష్టప్పను నల్లమాడ 30 పడకలల ఆస్పత్రికి తీసుకెళ్లగా వైద్య పరీక్షలు చేసి సీరియస్‌గా ఉందని తెలపడం తో మెరుగైన అనంతపురం ఆస్పత్రికి తరలించా రన్నారు. ఆరోగ్యం కుదుట పడకపోవడంతో తిరుపతి ఆసుపత్రికి వైద్య పరీక్షలు నిమిత్తం తరలించినట్లు తెలిపారు. ఈ విషయాన్నీ జిల్లా పీడీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరినట్లు వెల్లడించారు. మండల అధికారులు ఉపాధి హామీ పథకం కూలీలకు అవసరమైన పనిముట్లు, మెడికల్ కిట్,నీడకు టెంట్లు అందుబాటులో ఉండేటట్లు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో నల్లమాడ, ఓడిచెరువు మండల సీపీఐ, వ్యవసాయ కార్యదర్శులు రామచంద్ర. బి.నాగేంద్ర, బి.నాగేంద్ర. జాయింట్ సెక్రెటరీ, ఎం.రామాంజనేయులు, గంగాధర, మూడే బాలాజీ నాయక్. జీఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

అగ్నివీర్ మురళీ నాయక్ కుటుంబానికి రూ.25 లక్షల చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల : జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, పాలకొండ జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణల చేతుల మీదుగా పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు రూ.25 లక్షల రూపాయల చెక్కును మురళి నాయక్ తల్లిదండ్రులు శ్రీరామ్ నాయక్ జ్యోతి బాయిలకు శనివారం గోరంట్ల మండలంలోని కల్లితండాకు చేరుకుని అందజేశారు, అలాగే ఆపరేషన్ సిందూర్‌లో జమ్ము కాశ్మీర్ సరిహద్దులో పాకిస్తాన్ సైనికులు జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన మురళినాయక్ కు నివాళులు అర్పించారు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అనంతరం మీడియాతో ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామని, కల్లితాండాను మురళినాయక్ తాండాగ త్వరలో మారుస్తామని, ప్రతి జిల్లా కేంద్రం గోరంట్లలో మురళినాయక్ విగ్రహాన్ని పెట్టాలని వినతులు వచ్చాయన్నారు, సియం చంద్రబాబు, డిప్యూటి సియంతో కలసి విషయం మాట్లాడుతామన్నారు, దేశం కోసం ప్రాణాలు వదిలిన వీరజవాన్ మురళికి నివాళులు అర్పించామన్నారు. కార్యక్రమంలో అహుదా ఛైర్మెన్ వరుణ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తిరుపతి నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి కాయగూరల లక్ష్మీపతి, బోయ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ అంకె ఈశ్వర్, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పత్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆర్డీటీ హాస్పిటల్ కోసం పాదయాత్ర

విశాలాంధ్ర-కణేకల్లు: శనివారం కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సేవ్ ఆర్డిటి హాస్పిటల్ కోసం పాదయాత్ర చేస్తున్న కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తలారి రంగయ్యని కలిసిన రాయదుర్గం నియోజకవర్గం వైఎస్సార్ పార్టీ సమన్వయకర్త పార్టీ కార్యకర్త మెట్టు గోవిందరెడ్డి ఈ పాదయాత్ర కు సంఘీభావం తెలుపుతూ పాదయాత్రలో పాల్గొన్నారు. మహిళలు నాయకులకు మంగళహారతులు ఇచ్చి అనంతరం గజ పూలమాలలో వేసి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు, కనేకల్ మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ : మండలంలోని పెన్నాహోబిలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి రమేష్ బాబు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జులై 9న సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ ,కో కన్వీనర్ ఆదినారాయణ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు డి.చంద్రకళ, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జులై 9 వ తారీఖున సిఐటియు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని, ముఖ్యంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమానమేతను ఇవ్వాలని, రాజ్యాంగపరంగా కార్మికులకు సంబంధించిన 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, నాలుగు కార్మిక కోడ్ రద్దు చేయాలని ,ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని తెలిపారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని ,కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మహిళలు పనిచేసే ప్రదేశాలలో భద్రత ఏర్పాట్లు ఏర్పాటు చేయాలని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం 10 గంటలు విధానానికి కంకణం కట్టకనే మన రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని విధానం అమలు చేయడానికి ప్రయత్నాలు కొనసాగి స్తున్నారని తెలిపారు. కార్మికులకు న్యాయం జరిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేసే వరకు సిఐటి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇటువంటి అనేక రకాల సమస్యల సాధనకై జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో సంఘటిత అసంఘటిత ప్రతి కార్మికుడు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి పెంచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ హైదర్ వలీ, ఓబులేసు, దీన, జయమ్మ, పాల్గొన్నారు.

యోగాతో ఒత్తిడి దూరం.. ఎంపీడీఓ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : నిత్యం యోగ సాధన ద్వారా మానసిక ఒత్తిడి శారీరక అలసట దూరమై ఉల్లాసంగా ఉంటామని,, ప్రతిఒక్కరూ తన జీవన శైలిలో యోగాను భాగస్వామ్యం చూసుకోవాలని ఎంపీడీఓ విజయభాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని సచివాలయ కేంద్రాలలో మెగా యోగా రిహార్సల్ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పాల్గొని యోగా చేశారు. ఈనెల 21న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని యోగా రిహార్సల్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. యోగాకు గంట సమయం కేటాయిస్తే అనారోగ్యానికి దూరంగా ఉండొచ్చన్నారు. దీనిపై సచివాలయ సిబ్బంది. విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

నేమకల్లు శ్రీ అంజన్నకు విశేష పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన నేమకల్లు శ్రీ ఆంజనేయస్వామి వారికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఆర్చకులు అనిల్కుమార్చార్యులు, సంతోష్కుమారాచార్యులు, పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, పంచాంబృతభిషేకం, నిర్మల్యవిసర్జన, అష్టోత్తర నిర్వహిచి స్వామి వారి మూలవిరాటు పుష్పాలంకారణ చేసి నైవేద్యం సమర్పించిన అనంతరం మహామంగళహారతి ఇచ్చారు. దర్శనం కోసం వివిధ ప్రాంతల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

జాతీయ ఉపకార వేతనాలకు విద్యార్థులు ఎంపిక ..

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుట్టూరు విద్యార్థులు గత విద్యా సంవత్సరం 2024-2025 నందు 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ అర్హత పరీక్షలు రాశారు, అందులో పాఠశాలకు చెందిన విద్యార్థులు బిందులహరి, రచన, యామిని, అను ముగ్గరు విద్యార్థులు ఎన్ఎంఎస్‌కు ఎంపిక అయ్యారని వీరికి నాలుగు సంవత్సరాల పాటు 12 వేల రూపాయలు ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుంది. ఎంపికయిన విద్యార్థులను ప్రధానోపాధ్యా యులు, నాగార్జున, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ సుబ్బ రాయుడు, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని ఎగువగడ్డ వీధికి చెందిన మంగళ నాగరాజు, కుమార్తె ముత్యాలమ్మలు ఇటీవల రెండు రోజుల వ్యవధిలో లోనే ఇద్దరు మరిణించారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉండడం తో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు ఒక రైస్ ప్యాకెట్, ఎగువ గడ్డకి చెందిన టిడిపి నాయకులు కృష్ణమూర్తి రూ.5 వేల నగదు ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు కార్యక్రమంలో టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు నరేంద్ర,కురబ నంజుండ, స్టుడియో నూరి, లక్ష్మి నారాయణ, వడ్డి ఆంజనేయులు, బోయ సోము పాల్గొన్నారు.

యోగాతోనే మానసిక ఆరోగ్యం..

విశాలాంధ్ర-గుడిబండ: మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయంలోని అధికారులు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఎం జె పి జూనియర్ కళాశాలలో భూ రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ రాం భూపాల్ రెడ్డి, ఎంపీడీవో కేశవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రెడ్డిప్రకాష్ యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు ఎం జె పి కళాశాలలోని బాలికలతో మాట్లాడుతూ తమ జీవితంలో యోగ భాగం కావాలన్నారు.యోగ అభ్యర్థన పై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతిరోజు పిల్లలు నుంచి పెద్దల వరకు యోగ అభ్యసించవచ్చునారు.జీవితంలో యోగను భాగంగా చేసుకొని ఆరోగ్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే కొంకల్లు,చిగతుర్పి, శంకరగల్లు, తదితర గ్రామ సచివాలయాలలో యోగాంధ్రపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, వీఆర్వో రామప్ప,పంచాయతీ కార్యదర్శులు హరీష్,అజయ్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్లు రైతు సేవ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మకు వందనంతో వెలుగులు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కొంకల్లు గ్రామానికి చెందిన అనుశ్రీ హనుమేష్ దంపతులకు ముగ్గురు సంతానం. నిరుపేద కుటుంబం కావడంతో ఒక్క కుమార్తె ఇద్దరు కుమారులకు రూ.39 వేలు భార్య అనుశ్రీ బ్యాంక్ ఖాతాలోకి జమ కావడం చాలా ఆనందంగా ఉందని హనుమేష్ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కేవలం నా కుమార్తెకు మాత్రమే అమ్మ వాడి ద్వారా అందించే వారిని ప్రస్తుతం ముగ్గురు నా బిడ్డలకు అమ్మకు వందనం ద్వారా మొత్తం జమైందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అమ్మకు వందనం డబ్బులను విద్యార్థుల చదువులకి ఉపయోగించాలని కోరారు. ఈ క్రమంలో కూటమి ప్రాంతంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు